మినీ కథలు :

బిల్లు

కమలాకరప్రసాద్

ఒకసారి నేను, మా ఫ్రెండ్ రంగా కలిసి "వెల్‌కం" హోటల్లో తీరిగ్గా పీకలదాకా మెక్కిన తరువాత కాసేపు బిల్లు నేనిస్తానంటే, నేనిస్తానని పోట్లాడుకున్నాక. చివరికి నేనే గెలిచినట్లు నా మిత్రుడు డిక్లేర్ చేసి ప్రక్కకి తప్పుకున్నాడు. నేను గొణుక్కుంటూ జేబులోంచి ఒక రెండు రూపాయలనోటు, మరొక రూపాయినోటు తీసి రెండూయాభై పైసల బిల్లుతో కలిపి కౌంటరులోని వ్యక్తికి అందించాను. అతను ఓసారి క్యాష్ బాక్సులోకి తొంగి చూసి చిల్లర లేదు. యాభై పైసలు తరువాత తీసుకోండి అన్నాడు. అదేదో ఆ హోటలు ఆచారమైనట్లు.

ఈనాడు ఇదో పెద్ద న్యూసెన్సు. ఎక్కడ చూసినా చిల్లర తిరిగి ఇవ్వటం లేదు. బస్సులో కండక్టరు టిక్కెట్టు ఇచ్చి. చిల్లర దిగేటప్పుడు తీసుకోమంటాడు సినిమాహాల్లో బుకింగ్ క్లర్కులు చిల్లర లేదు సినిమా వదిలాక కనబడండి అంటారు. అంతెందుకు పదిహేను పైసల న్యూస్ పేపరుకి చిల్లర లేదని ఇరవై పైసలు వసూలు చేస్తున్నారు. మనం అవసరం కొద్దీ పోనీలెమ్మని ఊరుకుంటాం కాని ఇది వారు లాభసాటి వ్యాపారంగా సాగించేస్తున్నారు. మేము చాలాసార్లు చిన్న చిన్న చిల్లర్లు పదులుకున్నాము.

కాని ఈ సారి మా రంగకి భలే కోపం వచ్చేసింది దాంతో దూకుడుగా కౌంటరులోని వ్యక్తి దగ్గరికి వచ్చి ఆ యాభై పైసలు ఈ సారి మేమే ఇస్తాం కాని, ఆ రూపాయి ఇటివ్వండి అనేసరికి. పాపం! ఆ వ్యక్తి ఆముదం త్రాగిన మొహం పెట్టి ఒక రూపాయి తీసి నాకిచ్చాడు.

తరువాత రెండు రోజులకు అనుకుంటాను. మరో మిత్రుడితో కలసి అదే హోటల్‌కి వెళ్ళాను. ఈ సారికూడా బిల్లు చెల్లించే సదవకాశం నాకే వచ్చింది బిల్లు చెల్లిస్తుండగా, పాతబాకీ గుర్తుకువచ్చి అడిగి ఇవ్వటం మంచిదని ఏమండీ "మా ఫ్రెండ్ చిల్లర ఇచ్చివెళ్ళాడా" అన్నాను.

"అతను ఏమోనండి జ్ఞాపకంలేదు" అన్నాడు సరే అని అనుమానంగానే పాత చిల్లర కూడా చెల్లించి. ఇంటికి వస్తుండగా బజారులో మా రంగడు కలిశాడు. వాడు మళ్ళీ ఇస్తాడేమోనని చిల్లర ఇచ్చిన సంగతి చెప్పాను.

"నేను మొన్ననే ఇచ్చేశానుగా. మళ్ళీ నీ దగ్గర ఎందుకు తీసుకున్నాడు" అని ఎదురు ప్రశ్న వేశాడు. "సరేలే! నువ్విచ్చినట్లు నేను కలగన్నానా!" పోనీ తరువాత తిరిగి తీసుకోవచ్చు అని ఆ సంభాషణ అంతటితో ఆపి మా శ్రీమతి చెప్పిన కూరగాయలు కొని ఇల్లుచేరాను.

ఇంటి దగ్గర మా శ్రీమతి చేతిమీదుగా ఎన్ని కప్పుల కాఫీ సేవించినా హోటలుకి వెళ్ళకుండా నా మనసు నిలవదు. అలాగే మరోసారి అదే హోటలుకి వెళ్ళినపుడు, ఇద్దరి దగ్గరా వసూలు చేశాడన్న కోపంతో దబాయించి అతని దగ్గర మా యాభై పైసలు వసూలు చేశాను.

అటు తర్వాత రెండు రోజులకి అనుకుంటాను; మా రంగ నన్ను చూడగానే ఏదో జ్ఞాపకం వచ్చినట్లు "అరే! ఆ హోటలతని దగ్గర మన అర్ధరూపాయి తీసేసుకున్నాను" అన్నాడు.

నేను నోటమాటరాక తెల్లబోయి వింటుండిపోయాను! ★

ఏస్ ఆఫ్ ఆనర్



పిచ్చి పరంధామయ్యంటే ఆ పేటలో తెలియని వారుండరు "పిచ్చి" అంటే యింటిపేరేమో ననుకునేరు. అది పరంధామయ్యగారి శక్తి సామర్థ్యాలను చూసి, ఆ పేటవాళ్ళంతా ఆలోచించి, ఆలోచించి చించి. బుర్రలు బద్దలు కొట్టుకుని. చివరకు ఏకగ్రీవంగా నిర్ణయించిన పేరది.

పరంధామయ్య అసలు పూర్తి పేరు "పెద్దపులి పరంధామయ్య." పేరులోనయితే "పులి" వుందికాని. మనిషిలో మైక్రోస్కోపు పెట్టి వెతికినా. కనీసం పులిగోళ్ళ ఛాయ

మనీర్

లన్నా కనిపించవు. పుట్టటమే భయపడుతూ, భయపడుతూ పుట్టాడు. భయపడుతూ చదివాడు. భయపడుతూనే పెరిగి పెద్దై పెళ్ళి చేసుకుని భయపడుతూనే పదిమంది పిల్లల్ని కనేశాడు. భయపడుతూనే తాసిల్దారుగా పన్జేసి. భయపడుతూనే రిటైరై పోయాడు యేడాది క్రిందట.

భాను (ట్రేడర్స్)

భ్రమరాంబపురం–క్రిష్ణలంక
విజయవాడ–520002. (ఎ. పి)
గెలవండి. రూ. 10,000/–లు
1 కూపను 2/–; 10 కూపన్లు 16/–
ముగింపు : 10-4-78; ఫలితం : 16-4-78
డైలీలో

గడిలోని "సినీనటుని" పేరు కరెక్టుగా రాసి M. O. రశీదు గాని, లేక క్రాస్ చేయని I. P. O. గాని తప్పక జతపరిచి లిస్టుకు 0-40 పై. స్టాంపులు పంపండి. మా సొల్యూషన్‌కు సరిపోలని ప్రతీమాటా ఒక తప్పుగా లెక్కించబడును. మేనేజ్‌మెంటువారిదే తుది నిర్ణయం.

"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

మృదుమధుర మనోజ్ఞమైన
పరిమళానికి
తప్పక వాడండి

ఆంధ్ర దేశమంతటా ఏజంట్లు కావలెను

"చేసింది తాసిల్దారుద్యోగం....పాడిబర్రె లాంటి ఉద్యోగం.. సంపాయించటం చాత కాకపోతే సరి" యీసడించుకుంది పరంధామయ్య పత్నీరత్నం పాపాయమ్మ.

ఎందుకంటే-

పరంధామయ్య వూపిరిలో గాంధీగారి గీతాలు. నెత్తురు లో నెహ్రూ గారి న్యాయాలు. బుర్రలో బుద్ధభగవానుడి బోధనలు. గుండెల్లో గురునానక్ గారి గురూపదేశాలు నిండిపోయి వుండటంచేత. ఆయన తనువూ, మనస్సూ యెప్పుడూ "న్యాయం, ధర్మం", అహింస, ఎట్ సెట్రా, గట్రాలతో నిండిపోయి వుండటంచేత, ఆరువేల అప్పు, ఆరుగురాడ పిల్లలు, నలుగురు మొగ పిల్లలు, కూలిపోటానికి సిద్ధంగా వున్న కొంప, రాలిపోవటానికి "రడి"గా వున్న భార్య, చినిగిపోవటానికి వుత్సాహపడుతున్న చొక్కా లాంటివి సంపాదించుకోగలిగాడు. నిప్పునెంతగా దాచినా మండక మానుతుందా? అలాగే పరంధామయ్య గొప్పతనమూ మండిందోనాడు. అందుకే, పరంధామయ్యగారి గొప్పతనాన్ని గమనించి కొందరు ఔత్సాహికులు ఆయన్ను సన్మానించి బిరుదు ప్రదానం చేద్దామనుకున్నారో శుభవేళ.

"చూశావే పిచ్చిదానా, నన్ను రోజూ దెప్పుతుండేదానివిగా, చూడు యివాళ-చూడు నాకు బిరుదునిచ్చి సన్మానించబోతున్నారు" వీరావేశంతో వూగిపోతూ మీసాలు మెలివేశాడు పరంధామయ్య.

సన్మానం ముగిసింది. బిరుదు ప్రదానం జరిగింది. హుషారుగా ఇంటికొచ్చాడు ఆఘమేఘాలమీద పరంధామయ్య.

తనకిచ్చిన బిరుదుచూపించాడు పెళ్ళాం, పిల్లలకు గర్వంతో పొంగిపోతూ.

"తీసి దిబ్బలో వేయి" కసిగా అన్నాడు పెద్దవాడు.

"మీరూ మీ బిరుదూ కట్ట కట్టుకు నివూరేగండి" ఆవేశపడిపోయింది అర్ధాంగి.

'ప్రతి చవటాయకూ యిదే బిరుదిస్తారు, దీవించారు కుమార్తెలు కోరస్‌గా.

ఇంతకూ శ్రీశ్రీశ్రీ పరంధామయ్యగారికిచ్చిన బిరుదు "మంచివాడు".

ప్రయిజు

"నీకో పంజాబ్ స్టేట్ లాటరీలో ప్రథమంగా ప్రయిజు వచ్చింది సార్;"

ఫోనులో లాటరీ టిక్కెట్ల ఏజెంటు చెప్పిన మాటలకు ఆనందరావు తెగ సంబర

ఎవరి సంతకాల ?

ముసలి కడలి మూల్గేచోట
మునిమాపు వేళాడే చోట
ఇక్కడ
ఈ యిసుకలో, అచ్చైన అరికాళ్ళ
ఎవరి సంతకాలో?

ఎవరి కళ్ళు నడవని చోట
ఎవరి కాళ్ళు చూడనిచోట
ఇక్కడ
ఈ బురదలో – దిగిన మడమల
గుర్తులు
ఎవరి సంతకాలో ?

రాజ్యం హింస మరిగిన చోట
రక్తం ఎదురుతిరిగిన చోట
ఇక్కడ
ఈ అడవిలో– రగిలే పదముద్రలు
ఎవరి సంతకాలో ?

డాక్టర్ సి. నారాయణరెడ్డి

పడిపోయాడు. పడిపోడూమరి? నాలుగు వందల జీతగాడికి లాటరీలో మొదటి ప్రయిజు రావడమంటే మాటలా?

ఈ విషయం క్షణాలమీద ఆఫీసంతా ప్రాకిపోయింది. ప్యూను మొదలుకొని స్పెషలాఫీసరు వరకూ ఆనందరావు దగ్గరకు వచ్చి అభినందనల వర్షం కురిపించారు.